రంగుల హరివిల్లు

- జిల్లాలో హోరెత్తిన హోలీ సంబురాలు
- ఉదయం నుంచే రంగులతో చిన్నారులు
- మార్మోగిన డీజే, బ్యాండ్‌మేళాల మోతలు
- పల్లె, పట్నంలో డ్యాన్స్‌లతో యువత కేరింత
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో సోమవారం హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా రంగులు చల్లుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. చిన్నారులు కేరింతలు కొడుతూ రంగుల్లో మునిగియారు.

గుంపులుగా చేరి పోటాపోటీగా రంగులు చల్లుకుని మురిసిపోయారు. ఆయా కాలనీల కూడళ్లలో డీజే సౌండ్స్ ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. వీరితో పాటు మహిళలు, యువతులు ఉదయం నుంచే సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు. హోలీ సందర్భంగా వనపర్తిలో షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

–నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, మార్చి 25

గద్వాలలో హోలీ ఆడుతున్న యువకులు

ఎర్రవల్లి చౌరస్తా : హోలీసంబురాలు నిర్వహిస్తున్న పదోపటాలం సిబ్బంది

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

వనపర్తి టౌన్: వర్తక సంఘం ఆధ్వర్యంలో ..

వనపర్తి టౌన్: భగీరథ కాలనీలో హోలీ వేడుకల్లో

వనపర్తి టౌన్: పాలిటిక్నిక్ కళాశాల వద్ద

కొత్తకోట: సంబురాల్లో పాల్గొన్న మహిళలు

పాన్‌గల్: తెల్లరాళ్లపల్లి తండాలో గిరిజనుల నృత్యాలు

వనపర్తి జిల్లా కేంద్రంలో హోలీ సంబురాలు నిర్వహిస్తున్న మహిళలు

వనపర్తిలో చిన్నారిపై రంగు నీళ్లు చల్లుతున్న బాలుడు

వనపర్తిలో హోలీ ఆడుతున్న చిన్నారులు, పెద్దలు

వనపర్తిలో నృత్యాలు చేస్తున్న మహిళలు

వనపర్తిలో వేడుకల్లో యువకులు

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో చిన్నారికి రంగు పూస్తున్న యువతి

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో హోలీ ఆడుతున్న చిన్నారులు

గద్వాలలో కేరింతలు కొడుతున్న చిన్నారులు

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో హోలీ ఆడుతున్న చిన్నారులు, పెద్దలు

ఖిల్లా ఘణపురంలో హోలీ సంబురాలు నిర్వహిస్తున్న చిన్నారులు

కేటీదొడ్డి : వెంకటాపురంలో హోలీ సంబురాల్లో యువకులు

ఆత్మకూరులో ఉత్సాహంగా హోలీ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

వీపనగండ్లలో రంగులు చల్లుకుంటున్న యువకులు

మల్దకల్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు

పెబ్బేరులో చిన్నారుల హోలీ సంబురాలు

వనపర్తి : కడుకుంట్లలో హోలీవేడుకల్లో చిన్నారులు

గోపాల్‌పేట: తల్పునూర్‌లో యువకుల సంబురం

అయిజ రూరల్ : సంకాపురంలో..

అయిజ : చిన్నారుల కేరింతలు


చిన్నంబావిలో హోలీ జరుపుకొంటున్న దృశ్యం

గట్టు మండల కేంద్రంలో ..

పెద్దమందడి : దొడగుంటపల్లిలో యువకుల హోలీ వేడుక

హోలీ వేడుకల్లో ఆకతాయిల అల్లరి

గట్టు, మార్చి 25: హోలీ సందర్భంగా కొందరు ఆకతాయిలు ఇష్టానుసారంగా వ్యవహరించడంతో గట్టులో ఆదివారం రాత్రి ప్రజలు ఇబ్బందిపడ్డారు. కామదహనంలో భాగంగా నిర్వహించిన ఊరేగింపులో పలువురి ఇళ్ల ముందు కుండలు పగులగొట్టారు. అసభ్య పదజాలంతో మాట్లాడారు. దీంతో స్థానికులు కొందరు ఎస్సైకి ఫోన్ చేసి చెప్పారు. స్పందించిన ఎస్సై రామకృష్ణ వెంటనే సుభాష్ చంద్ర బోస్ చౌక్‌కి చేరుకుని స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. హోలీ సందర్భంగా ఏటా కొందరు ఇబ్బందులు సృష్టిస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని రజిత అనే మహిళ పోలీసులకు మౌఖికంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన వైస్ ఎంపీపీ

ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌తో వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్

ధరూరు, మార్చి 25: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ధరూరు వైస్ ఎంపీపీ పచ్చర్ల సుదర్శన్‌రెడ్డి హైదరాబాద్ విమానాశ్రయంలో సోమవారం కలిశారు. పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ప్రభాకర్‌గౌడ్, గార్లపాడు ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళులర్పించిన బండ్ల జ్యోతి

ధరూరు, మార్చి 25: మండలంలోని ఉప్పేరుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముక్తార్ అలీ అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గ్రామానికి వెళ్లి, ముక్తార్ అలీ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సర్వా రెడ్డి, హన్మంతురెడ్డి, కురుమన్న, నాయకులు పాల్గొన్నారు.

ముక్తార్‌అలీ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బండ్ల జ్యోతి

జోగుళాంబ ఆలయంలో చండీ హోమాలు

అలంపూర్,మార్చి 25 : పట్టణంలోని జోగుళాంబ ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం యాగశాలలో అర్చకులు చండీ హోమం నిర్వహించారు. హోమంలో పాల్గొనదలచిన వారు దేవస్థానం కౌంటర్‌లో రూ.1000 రుసుం చెల్లించి రశీదు పొందాలని పాలక మండలి కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. హోమంలో 110 మంది భక్తులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయంలో అన్నదానం

ఉండవల్లి మండలంలోని అలంపూరు చౌరస్తాలో వెలిసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఆకు పూజ,అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అలంపూరు చౌరస్తా కారు డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు

ఘనంగా శివపార్వతుల కల్యాణం

కొత్తకోట,మార్చి25: మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ఆది దంపతుల శివపార్వతుల కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. అంతకుముందు శివలింగానికి పంచామృతాభిషేకాలు, అర్చన చేశారు. ఏకరుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు జగదీశ్, అనిల్ పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

మల్దకల్, మార్చి 25: మండల కేంద్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమిని పురస్కరించుకొని కల్యాణ మంటపంలో భూలక్ష్మీ, శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీధర్‌రావు, రవిచారి, నాగరాజాచారి ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, బాబురావు, వెంకోబరావు, చంద్రశేఖర్ రావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జోగుళాంబ ఆలయంలో చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

కానాయపల్లిలో కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

రాజోలి, మార్చి 25: మండల కేంద్రంలోని లక్ష్మీవైకుంఠ నారాయణస్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక వ్రతాలను నిర్వహించారు. సాయంత్రం ప్రభోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

తప్పిన పెను ప్రమాదం

అయిజ, మార్చి 25 : పట్టణంలోని ఎస్సీ కాలనీ సమీపంలో పెద్దవాగు వద్ద మంటలు అకస్మాత్తుగా చెలరేగాయి. వాగులోకి మురుగు ప్రవహించి జమ్ము పెరగడంతో జమ్ము గడ్డికి నిప్పంటుకున్నది. ప్రజలు బిందెలతో నీటిని చల్లి మంటలు అదుపు చేశారు. సమీపంలోనే పశువుల గ్రాసం నిల్వ చేసిన దొడ్లు ఉండటంతో రైతులు ఆందోళన చెందారు. ఘటనా స్థలాన్ని ఎస్సై విజయ్ భాస్కర్ పరిశీలించారు.

విద్యార్థులకు నైపుణ్య విద్య అందించాలి

గద్వాల అర్బన్, మార్చి 25: విద్యార్థులకు నైపుణ్య విద్యను అందించాలని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బెటర్ లైఫ్ మోడల్ స్కూల్‌లో రెండో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రతాప్‌రెడ్డి, ఎంఈవో సురేశ్, ఎస్సైలు రాము, శ్రీకాంత్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సంజీవరెడ్డి ఉన్నారు.

రెండ్రోజుల వ్యవధిలో తల్లీ కుమారుడు మృతి

గట్టు, మార్చి 25: రెండు రోజుల వ్యవధిలో తల్లీ, కుమారులు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. బీఆర్ఎస్ నాయకుడు మఠం బూదెయ్యస్వామి తల్లి మఠం ఆదెమ్మ(90) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. ఆమె అంత్యక్రియలు నిర్వహించాక కుమారుడు బూదెయ్యస్వామి (66)అనారోగ్యానికి గురికావడంతో ఆయనను వైద్యం కోసం రాయిచూర్‌కు ఆదివారం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఈయనకు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

టిప్పర్ బోల్తా: డ్రైవర్‌కు గాయాలు

గట్టు, మార్చి 25: భారత్‌మాల రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న కంపెనీకి చెందిన ఓ టిప్పర్ సల్కాపురం వెళ్లే దారిలో అదుపుతప్పి బోల్తాపడింది. సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

మద్యం పట్టివేత: కేసు నమోదు

గోపాల్‌పేట, మార్చి 25: రేవల్లి మండలం తల్పునూర్‌తండాలోని కిరాణాషాపుల్లో సోమవారం పోలీసులు తనిఖీలు చేశారు. కాట్రావత్ మంగ్య కిరాణం షాపులో ఏడులీటర్ల మద్యం పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతిరెడ్డి తెలిపారు.

సకాలంలో బిల్లులు చెల్లించాలి

అమరచింత, మార్చి 25: పాలమూరు ఉమ్మడి జిల్లాలో కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 80వేల ఎకరాల్లో సాగు చేసిన చెరుకుపంటను ఈ సంవత్సరం యాజమాన్యం రైతులకు ఇబ్బందులు కలుగకుండా సకలంలో కొతలను పూర్తి చేయడం సంతోషంగా ఉందని చెరుకురైతుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి, ఫ్యాక్టరీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పంట పండించిన రైతులకు కొతలు చేసేందుకు కూలీల కొరత , ఇబ్బందులు కలిగించకుండా లేబర్‌ను అందుబాటులో ఉంచడం సంతోషంగా ఉందన్నారు. అలాగే చెరుకు రైతులు పండించిన పంటకు యాజమాన్యం గిట్టుబాటు ధరను కల్పించడంతో పాటు, సకలంలో బిల్లులు చెలించి రైతులను ఆదుకోవాలని కోరారు.

ప్రమాదవశాత్తు వేరుశనగ, వరిగడ్డి దగ్ధం

వీపనగండ్ల, మార్చి 25: వేరుశనగ, వరిగడ్డి వాములు దగ్ధమైన ఘటన మండలంలోని నాగర్లబండతండాలో సోమవారం చోటుచేసుకున్నది. స్థానికుల సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన రాత్లావత్ ప్రకాశ్ జీవనోపాధి కోసం 30 గొర్రె పిల్లలు, 4 పశువులను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అందులో భాగంగా రెండు ట్రాక్టర్ల వేరుశనగ, రెండు ట్రాక్టర్ల వరిగడ్డి కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా గడ్డివాములు దగ్ధమయ్యాయి. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని స్థానికులు కోరారు.

సరిహద్దురాళ్లు తొలగించిన వారిపై కేసునమోదు

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 25 : అక్రమంగా పొలంలో సరిహద్దురాళ్లు తొలగించిన వారిపై కేసునమోదైన ఘటన ఎర్రవల్లి మండలంలోని కోదండాపురం పీఎస్‌లో చోటు చేసుకున్నది.ఎస్సై స్వాతి కథనం మేరకు సాసనూలు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు పొలం సరిహద్దు రాళ్లను అదే గ్రామానికి చెందిన జీవన్న, పరశురాముడు, రామకృష్ణ,కుమార్ ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న వెంకటేశ్వర్లు వారిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.